ప్రచురణయోగ్యమైన

**భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము**

**సివిల్ అప్పిలేట్ అధికార పరిధి**

**సివిల్ అప్పిలు 3639/2022**

**ఎస్. ఎల్. పి (సి) నెం. 1595/2022**

**ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం మరియు ఇతరులు .. అప్పీలుదారులు**

**వర్సెస్**

**శ్రీమతి ప్రియాంక ..ప్రతివాదులు**

**తీర్పు**

**ఎం.ఆర్.షా.న్యాయమూర్తి**

అప్పీలు దారులు —స్టేట్ ఆఫ్ యు.పి.మరియు ఇతరులు దాఖలు చేసిన స్పెషల్ అప్పీల్ నెం.343/2021 కేసును అలహాబాద్ హై కోర్టు వారి ద్విసభ్య దర్మాసనం కొట్టివేస్తూ సింగల్ జడ్జ్ జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వును నిర్ధారించెను –మరియు రిట్ పిటిషనర్ కు చనిపోయిన ఆమె భర్త యొక్క గ్రాట్యుటీ ని చెల్లించవలెనని , అప్పీలుదారులు–స్టేట్ ఆఫ్ యు.పి మరియు ఇతరులను హైకోర్టు ధర్మ ఆదేశించింది. ఇట్టి తీర్పు ద్వారా బాధపడి అసంతృప్తి చెంది స్టేట్ ఆఫ్ యు.పి.మరియు ఇతరులు ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

2. ప్రస్తుత అప్పీలులోని విషయములు క్లుప్తముగా ఈ క్రింద విధముగానున్నవి.

2.1 డాక్టర్ వినోద్ కుమార్, రిట్ పిటిషనర్ యొక్క భర్త లెక్చరర్ గా పనిచేయుచుండె ను. అతడు తేదీ 2-7-2001 నాడు ఉద్యగములో చే రెను. ఉద్యోగములో నుండగానే తేదీ 11-8-2009 నాడు చనిపోయెను. రిట్ పిటిషనర్ — చనిపోయిన ఉద్యోగి భార్య , ఆమె భర్తకు రావలసిన గ్రాట్యుటీని చెల్లింపవలెనని దరఖాస్తు చేసికొనెను. ఆమె భర్త ఉద్యోగములో ఉండగా 60 సంవత్సరములు పదవీ

కాలముకు ఆప్షన్ ఇవ్వలేదనే కారణముతో ఆమే దరఖాస్తును తిరస్కరించిరి. కాగా , రిట్ పిటిషనర్ హైకోర్టులోని రిట్ అప్పీల్ నెం. 2211/2021 ను దాఖలు చేసేను.

2.2 హైకోర్టు వారి పూర్వపు తీర్మానములపై ఆధార పడిన సింగల్ జడ్జి ఈ విధముగా తీర్పు నిచ్చిరి. చనిపోయిన ఉద్యోగి జీవించివుంటే , 2026 లో పదవీ విరమణ చేసేవాడని , పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ళకు అంగీకారము తెలిపేవాడని. అతడు అట్టి ఆప్షన్ ఇవ్వడానికి ముందే చనిపోయేనని తీర్మానించి రిట్ పిటిషన్ ను అనుమతించుచూ పిటిషనర్ భర్త పదవీ విరమణ వయస్సు గూర్చి ఆప్షన్ ఇవ్వని సంగతిని పట్టించుకోకుండా ఆమె భర్తకు సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి రావలసిన గ్రాట్యుటీని ఆమె దరఖాస్తు తేది నుండి అట్టి గ్రాట్యుటీ పైకము చెల్లింపు తేదీ వరకు సంవత్సరమునకు 8% వడ్డీతో చెల్లించవలెనని అప్పిలదారులను ఆదేశించెను.

2.3 అట్టి సింగిల్ జడ్జ్ గారు జారీ చేసిన తీర్పు, ఉత్తర్వులను బట్టి బాధ మరియు అసంతృప్తి చెందిన అప్పీలు దారులు హైకోర్టు ధర్మాసనము సమక్షములో అప్పీలును రిట్ దాఖలు చేసెను. హై కోర్టు ధర్మాసనము ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా అట్టి అప్పీలును కొట్టివేసేను. అందువలన ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడెను.

3. అప్పీలుదారు తరపు న్యాయవాది శ్రీ సంజయ్ కుమార్ త్యాగి తన బలమైన వాదనలో కేసులోని విషయములు , పరిస్థితుల రీత్యా చనిపోయిన ఉద్యోగి గ్రాట్యుటిని రిట్ పీటీషనరుకు చెల్లించమని అప్పీలుదారు ఆదేశించుటలో హై కోర్టు భౌతికముగా పొరపాటు చేసేనని పేర్కొనేను.

3.1 న్యాయవాది చనిపోయిన ఉద్యోగి ఆప్షన్ ఇచ్చుటలో విఫలమైనదని , కాబట్టి డెత్ కమ్ గ్రాట్యుటీని మంజూరు చేసి ప్రతివాది చనిపోయిన ఉద్యోగి వారసురాలికి లబ్ది కలిగించలేమని వాదించేను.

3.2 అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము డెత్–కమ్ గ్రాట్యుటీ లబ్ది పొందుటకు పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరములు (ప్రస్తుతము 60 సంవత్సరములు) గూర్చి ఆప్షన్ ఇచ్చుట తప్పని సరిగా ఉన్నదనియూ , కాబట్టి చనిపోయిన ఉద్యోగి అట్టి ఆప్షన్ ఇవ్వకపోయిననూ డెత్ కమ్ గ్రాట్యుటీ లబ్ధి ని చనిపోయిన ఉద్యోగి భార్య –ప్రతివాదికి ఇవ్వాలని అప్పీలుదారులని ఆదేశించుటలో హై కోర్టు వారు భౌతికముగా తప్పు చేసిరని వాదించేను. ప్రతివాది – చనిపోయిన ఉద్యోగి వారసురాలు తరపు న్యాయవాది తన తీవ్రమైన వాదనలో జరిగిన విషయాలు , పరిస్థితులలో చూస్తే చనిపోయిన

ఉద్యోగి యొక్క డెత్ కం గ్రాట్యుటీ లబ్ది ని ఉద్యోగి చనిపోయిన సందర్భములో ప్రతివాది కి ఇవ్వాలని అప్పీలుదారులను ఆదేశించుటలో హై కోర్టు వారు భౌతికముగా తప్పు చేసిరని వాదించేను.

4. ప్రతివాది –చనిపోయిన ఉద్యోగి వారసురాలు తరపు న్యాయవాది తన తీవ్రమైన వాదనలో జరిగిన విషయాలు, పరిస్థితుల పరంగా చూస్తే చనిపోయిన ఉద్యోగి యొక్క డెత్ –కమ్–గ్రాట్యుటీ లబ్ది ని ఉద్యోగి చనిపోయిన సందర్భములో ప్రతివాది కి మంజూరు చేయుటలో హై కోర్టు వారు ఎలాంటి తప్పు చేయలేదని పేర్కొనేను.

4.1 న్యాయవాది గారు తన వాదనను కొనసాగించుచూ, ఇట్లు పేర్కొని రి. చనిపోయిన ఉద్యోగి తేదీ: 2–7–2001 నాడు లెక్చరర్ గా నియమించబడెను. తేదీ : 11–8–2009 నాడు ఉద్యోగములో ఉన్నప్పుడు చనిపోయేను. దురదృష్టవశాత్తు, పదవీ విరమణ వయస్సు గూర్చి తన ఆప్షన్ ఇవ్వడానికి ముందే అతడు చనిపోయేను. తేదీ.16–9–2009 నాడు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు తేదీ.01–07–2010 వరకు అమలులో కలదు. అట్టి ఆప్షన్ ఇచ్చుటకు అతనికి హక్కు గలదు. కానీ, దురదృష్టవశాత్తు, తన ఆప్షన్ ఇవ్వడానికి ముందే అతడు చెనిపోయేను. అందువలన ఇట్టి అసాధారణ సంఘటన, పరిస్థితులను పరిశీలించిన హై కోర్టు చనిపోయిన ఉద్యోగి వారసులు–ప్రతివాదికి డెత్–కమ్ లబ్ది ని మంజూరు చేయాలని అప్పీలుదారు ఆదేశించుటలో హై కోర్టు ఎటువంటి తప్పు చేయలేదు. కేసులో ఇట్టి అసాధారణ పరిస్థితుల దృష్ట్యా, ఉన్నత న్యాయస్థానములోని సింగల్ బెంచ్ మేలుకరమైన గ్రాట్యుటీ పద్ధకమును ప్రతివాదికి మంజూరు చేయగా, డివిజన్ బెంచ్ వారు దానిని నిర్ధారించిరి. కాబట్టి దీనితో జోక్యము అవసరము లేదని పేర్కొనిరి.

5. ఇరువైపుల కక్షిదారుల తరపు న్యాయవాదుల వాదనలు పూర్తిగా విన్నాము.

ముందుగా పరిశీలించవలసిన విషయాలు , చనిపోయిన ఉద్యోగి పుట్టిన తేదీ: 1–7–1951, అతడు తేదీ: 2–7–2001 నాడు లెక్చరర్ గా నియమించబడెను . తేదీ 30-06-2011 నాటికి అతడికి 60 సంవత్సరములు వయసు వచ్చివుండేది. తేదీ 16–9–2009 నాటి ఉత్తరవు పరకారము పదవీ విర మన వయసు 60 సంవత్సరములు వుండాలని తే ది 1–7–2010 నాడు లేక అంతకు ముందు గాని ఆప్షన్ ఇచ్చివుం డే వాడు. అయినను, అతడు ఆప్షన్ ఇవ్వడానికి ముం దే దురదృష్టవశాత్తు చనిపోయేను. నిజానికి, ప్రభుత్వ ఉత్తరువు జారీ కాక ముందే అతడు చనిపోయేను. అతడు తేదీ 11–08–2009 నాడు చనిపోయేను. కానీ ప్రభుత్య ఉత్తరు తేదీ 16–09–2009 నాడు జారీ చేయబడును. కాబట్టి అతడు ఆప్షన్ ఇచ్చే అవకాశమే లేదు. అందువలన ఈ కేసులో యోగ్యత లేదు.

తేదీ: 16-9-2009 నాటి ప్రభుత్వ ఉత్తర్వు యొక్క లాభమును పొందుటకు ప్రతివాదికి హక్కు కలదనియూ, చనిపోయిన ఉద్యోగి యొక్క వారసురాలిగా, డెత్ – కమ్ –రిటైర్ మెంట్ గ్రాట్యుటీ లబ్ధికి హక్కుదారురాలని హైకోర్టు వారు సరిగానే పరిశీలించిరి.

ఒకవేళ చని పోయిన ఉద్యోగి ఆప్షన్ ఇచ్చిన నూ, అప్పుడు కూడా అతడు డెత్–కమ్–రిటైర్ మెంట్ పథకము కింద లబ్ధి పొందివుండక పోవునని, అప్పీలుదారుల తరపు న్యాయవాది చెప్పిన దానిలో పస లేద ని ఈ దశలో గమనించవ లెను. డెత్–కమ్–గ్రాట్యుటీ మేలు కరమైన ప థకము మరియు ప్రతివాది చనిపోయిన ఉద్యోగి వారసురాలు ఆధారప డే వ్యక్తి కాబట్టి అట్టి పథకము ప్రతివాదికి వర్తింపజేయవలెనని సింగల్ జడ్జ్ వారు తీర్మారించిరి మరియు ద్విసభ్య దర్మాసనము వారు దానిని నిర్ధారించిరి.ఈ కేసులోని పరిస్థితుల రీత్యా, ఈ కోర్టు వారి జోక్యము అవసరములేదు .

6. పైన తెలిపిన కారణముల వలన ప్రస్తుత అప్పీలు విఫలమైనది మరియు కొట్టివేయదగినది. ఆప్రకారమే కొట్టి వేయబడెను. అత్యు న్నత న్యాయ స్థానము లో స్టేట్ ఇటువంటి కేసులను వాదించుటను తిరస్కరించుచున్నాము. కాబట్టి అప్పీలు కొట్టివేయబడినది. అప్పీలు దారులు ప్రతివాదికి ఈ రోజు నుండి నాలుగు వారాలలో పు రూ 50,000 (యభై వేల రూపాయలు) ఖ ర్చుల రూపేణా చెల్లించవలేను.

.. ...... .న్యాయమూర్తి

ఎమ్. ఆర్. షా

................న్యాయమూర్తి

బి.వి. నాగరత్న.

న్యూఢిల్లీ :

తేదీ: 9-2-2023.